ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 18 ఏప్రిల్, 2025 | పేజీలు : 08

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



**ప్రజాపక్షం/పరకల:** పంట నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మండలం లక్ష్మీ పురం గ్రామంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంట, అలాగే పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు తడిసిన వరి ధాన్యాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని, నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.అలాగే నడికూడ మండలం నరసక్కపల్లి గ్రామంలో గ్రామంలో ఉడుత లక్ష్మి రాజయ్య ఇళ్ళు గాలి దుమారానికి ఇంటి పై కప్పు లేచిపోగా వారిని పరకాల ఎమ్మెల్యే పరామర్శించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారానికి 'భూ భారతి' గొప్ప చట్టం




**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం చాలా గొప్పదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం హసన్‌పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని బాలాజీ గార్డెన్స్‌లో భూ భారతి చట్టం, రైతుల చుట్టం భూ భారతి చట్టంపై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. నూతన చట్టానికి సంబంధించిన ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా హన్మకొండ ఆర్డీవో రాథోడ్ రమేశ్ చదివి వినిపించారు. భూ సమస్యల పరిష్కారం, యాజమాన్య హక్కుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చాలా మంది నూతన భూ భారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. నూతన చట్టం గురించి తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సదస్సులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన భూ సమస్యలపై ఆర్డీవో రాథోడ్ రమేశ్, స్థానిక తహసీల్దారు చల్లా ప్రసాద్ సమాధనమిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూ భారతిని తీసుకొచ్చారన్నారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హన్మకొండ జిల్లాలోని హసన్‌పర్తి మండలంలో చేయడం సంతోషంగా ఉందన్నారు. భూమిని రైతులు, ప్రజలు ప్రాణ ప్రదంగా చూసుకుంటారన్నారు. ధరణి పోర్టల్ తీసుకరావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతుల కంట కన్నీరు పెడితే రాజ్యానికి అరిష్టమంటారన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరిచేందుకు ఈ చట్టం తీసుకొచ్చిందన్నారు. మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామన్నారు. భూ పంచాయతీలు చేయవద్దని హెచ్చరించినట్లు తెలిపారు. భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని, పలు సెక్షన్లు తెలుసన్నారు. న్యాయంగా ఉన్న మీ సమస్యల పరిష్కారం కోసం నిలబడతానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం భూ సమస్యల్ని పరిష్కరిస్తుందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూ హక్కులు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ కరుణాకర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి అనురాధ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నర్సింహారెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తంగళ్లపల్లి తిరుపతి, కార్పోరేటర్ దివ్యరాణి, పీఏసీఎస్ ఛైర్మన్లు బిల్లా ఉదయ్ రెడ్డి, మేర్గు రాజేష్‌గౌడ్, చల్లా గోపాల్‌రెడ్డి, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు



### కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం2025 అవగాహన సదస్సు కార్యక్రమం అధికారుల ఆధ్వర్యంలో మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్డీవో జై చందర్ రెడ్డి, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో కృష్ణమూర్తి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి లు పాల్గొని భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు భూ భారతి చట్టం యొక్క విధివిధానాలపై ఆర్డీవో జై చందర్ రెడ్డి రైతులకు భూ లబ్ధిదారులకు సుదీర్ఘంగా వివరించారు. అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. అలాగే భూ భారతి చట్టం అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఏలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ప్రతి ఒక్కరూ ఏర్పరచుకొని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విటల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ అర్జున్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పంచమి రేణు కుమార్, పంచాయితీ రాజ్ ఈఈ నర్సింలు, నాయకులు శేఖర్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీరామ్, డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/శాయంపేట:** శాయంపేట మండలంలో ఆకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి తోటలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు పరిశీలించి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అకాల వర్షం( వడగళ్ల వాన) వలన దెబ్బతిన్న కోల మల్లయ్య , గాజె చిరంజీవి లకు చెందిన అరటి తోటలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు రైతులతో మాట్లాడుతూ ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు లకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి పత్రాలను ఇచ్చానన్నారు. రైతులు అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని కోరారు. ఇట్టి విషయమును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు సహాయం అందేలా చేస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు రుణ మాఫీ చేసిందని, నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిందని చెప్పారు.అనంతరం శ్యాయంపేట మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్ వి కె కె ఫంక్షన్ హాల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేసు నమోదుకు నిరసనగా బైక్ ర్యాలీ ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేసినట్టు ఎమ్మెల్యే జీఎస్సార్ ఆరోపించారు. బీజేపీ కేసులకు కాంగ్రెస్ భయపడదని చెప్పారు.ఈ కార్యక్రమములో బాసాని చంద్ర ప్రకాష్, చల్లా చక్రపాణి, మారపల్లి రవీందర్, చిందం. రవి, డి టి రెడ్డి లతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మొరిగే ప్రతీ కుక్కకు సమాధానం చెప్పవలసిన పనిలేదు: కడియం



**ప్రజాపక్షం/ధర్మసాగర్:**రోడ్డు మీద మొరిగే ప్రతీ కుక్కకు సమాధానం చెప్పవలసిన పనిలేదు అని స్టేషన్ ఘనపూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి అన్నారు.హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రములో పీఏసిఎస్ వరి ధాన్యం కోనుగోలు కేంద్రమును గురువారం ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు.అనతంరం వారు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు సంక్షేమా దిశగా పనిచేస్తుందని అన్నారు.రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం అని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో చేమని విధంగా తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణి చేయటం జరుగుతుందని అన్నారు.స్టేసన్ ఘనపూర్ నియోజిక వర్గంను అన్ని విధాల అభివృద్ధి చేయటం జరుగుతుందని అన్నారు.మొరిగే కుక్కలకు నోర్ల మయించే సమయం దగ్గర్లో ఉందని అన్నారు.ఈకార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,పిఏసిఎస్ చైర్మన్ గుండేటి రాజేశ్వర్ రావు,వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి నీటి శుద్ధీకరణ, శీతలీకరణి వితరణ

**ప్రజాపక్షం/ కమలాపూర్:**కమలాపూర్ మండల కేంద్రంలోని సిహెచ్‌సి ప్రభుత్వ ఆసుపత్రిలో మేకిన్ కంపెనీ, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారు ఆర్‌వో ప్లాంట్, నీటి శీతలీకరణి యంత్రాన్ని అందించారు. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచినీటిని అందించే ధ్యేయంతో పరికరాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. డిజిఎం మేదూరి శ్రీనివాస్, ప్లాంట్ మేనేజర్ సురేష్ చందర్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పవన్, ఆపరేషన్ ఆఫీసర్ వంశీకృష్ణ, ఆసుపత్రి సూపరిండెంట్ నరేష్, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల పేర్లు చార్జ్‌షీట్‌లో నమోదుచేయడం సరికాదు

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీల పేర్లు చార్జ్ షీట్‌లో నమోదుచేయడం సరికాదని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడతూ మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై కక్షపూరిత విధానాలు అవలంబిస్తున్నదని, దానిలో భాగంగా నేషనల్ హెరాల్డ్ కేసులో ( సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జి షీట్ లో అక్రమంగా ఇరికించారనిమోదీ ప్రభుత్వం పై ద్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, బస్వరాజు శిరీష్‌శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు దామెర సర్వేశం, బిల్ల శ్రీకాంత్, ధూపం సంపత్, జన్ను రవి, జన్ను అరుణ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, తూర్పు అధ్యక్షులు ఎండి సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజనాల శ్రీహరి, గోరంటాల రాజు, చాగంటి శ్రీనివాస్, కరాటే ప్రభాకర్, జంజీరాల వేణు, ఆరెల్లి రవి, గజ్జల తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదానికి గురైన కారోబార్ మృతి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని మేకలగట్టు గ్రామానికి చెందిన కారోబార్ వేల్పుల నాగరాజు విద్యుత్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేకలగట్టు గ్రామపంచాయితిలో మల్టీపర్పస్ వర్కర్‌గా పనిచేస్తున్న నాగరాజు ఈనెల 5వ తేదీన గ్రామంలో వీధిలైట్లు అమర్చుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కిందపడగా హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా అతని ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించడంతో ఆయన మృతిచెందాడు. పేదరికంలో ఉన్న మృతుని కుటుంబాన్ని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు

## కంటతడి పెట్టిన ఎమ్మెల్యే నాగరాజు

### తన భర్త ప్రాణాలు కాపాడినందుకు రుణపడి ఉంటానన్న రేణికుంట్ల రమ్య

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వడివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యేను స్థానిక మహిళ రేణికుంట్ల రమ్య కలిసి అయ్యా మీరు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇచ్చిన ఐదు లక్షల రూపాయల వల్ల తన భర్త రమేష్ బ్రతికాడని కంటతడి పెట్టుకుంటూ చెప్పడంతో ఆ మాట విన్న ఎమ్మెల్యే కన్నీరు మున్నీరు అయ్యారు. రమ్య భర్తకు ఎల్‌ఓసి ఐదు లక్షలతో నిమ్స్ హాస్పటల్లో చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజును శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యాలకు గురైన వారు ప్రైవేట్ ఆస్పత్రులకు కాకుండా నా దగ్గరికి వస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిమ్స్ ఆసుపత్రికి ఎల్‌ఓసి మంజూరు చేయిస్తానని ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడికి గురికావద్దని ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ ఓ సి సద్వినియోగపరుచుకోవాలన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శించిన

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని లక్ష్మి నారాయణపురం గ్రామానికి చెందిన యాట అర్చన ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీకి రావడంతో డాక్టర్ అశ్రద్ధ వల్ల పసికందు మృతిచెందడంతో పసికంటు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామన్నారు. పసికందు మృతికి కారణమైన వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయాలన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు నవీన్, గ్రామ మాజీ సర్పంచ్ మల్యాల సరిత, పరుశరాములు, నాయకులు నల్ల నాగిరెడ్డి, పాపారావు, గూడ దామోదర్, తదితరులున్నారు.

## అంబేద్కర్ కూడలి అభివృద్ధికి 'కుడా' నిధులు కేటాయించాలి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ముల్కనూర్ అంబేడ్కర్ కూడలి జంక్షన్ చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని బిజెపి సిద్ధిపేట కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ అన్నారు. గురువారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేడ్కర్ సెంటర్‌లో మీడియాతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ జాతీయ రహదారి నిర్మాణ పనులు పరిశీలించి అంబేడ్కర్ విగ్రహాన్ని అడుగుల దూరంలో ఉన్న బస్టాండ్ స్థలంలో పెట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మంత్రి పొన్నం మాత్రం జంక్షన్ చేస్తానని మాట్లాడి వెళ్లారు. ఏది జరుగుతుందో తెలియని ఆయోమయ స్థితిలో ప్రజలు ఉన్నారని, మంత్రి స్పష్టత ఇవాల్సిన అవసరం ఉందన్నారు. కోటి రూపాయల 'కుడా' నిధులు కేటాయించి ఎల్కతుర్తి మాదిరి అంబేడ్కర్ జంక్షన్ అభివృద్ధి చేయాలని విజ్ఞప్తిచేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, నాయకులు భైరీ సదానందం, బొజ్జపురి పృథ్వీరాజ్, అలుగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** పేదవారి సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణి చేస్తుందన్నారు. ప్రజాప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. బీసీ కులగణన చేస బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, గత 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందన్నారు.

## ఎల్కతుర్తి సభ విజయవంతం చేద్దాం

**ప్రజాపక్షం/నెక్కొండ:**ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎలకతుర్తి లో జరిగే భారత రాష్ట్ర సమితి (తెరాస) పార్టీ రాష్ట్రస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన మండలంలోని గొట్లకొండ, అజ్మీర మంగ్య తండ, పిట్ట కాలు గోదు తండా, మహబూబ్ నాయక్ తండ, సాయి రెడ్డి పల్లి, పత్తిపాక, లతో పాటు పలు గ్రామాలలో పార్టీ ముఖ్య నేతలు పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ మాజీ చైర్మన్ గుంటుక సోమయ్య, టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు ఆయా గ్రామాలలో పార్టీ శ్రేణులతో విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి 27న జరిగే సమావేశానికి రావాలని ఆహ్వానించారు.

## మెగా జాబ్‌మేళాను యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎర్రబెల్లి దయాకర్రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఈనెల 21న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మెగాజాబ్ మేళా కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొంటారని ఈ జాబ్‌మేళాకు 100కుపైగా వివిధ కంపెనీలు రానుండగా, 5వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. కావున నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వడ్ల గింజను కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి రైతులకు సూచించారు. గురువారం మండలంలోని లక్ష్మి తండా, ఇబ్రహీంపురం గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా ఇబ్రహీంపురం గ్రామంలో ఏర్పాటుచేసిన మహిళ సంఘం భవనాన్ని కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రతి పేదవానికి సన్నబియ్యంతో బువ్వ పెట్టేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీని కృతనిశ్చయంతో అమలుచేస్తుందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్, నిడిగొండ పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, ఆర్డీవో గోపిరాం, ఏసీపీ భీమ్ శర్మ, ఏపీడీ శ్రీనివాస్, తహశిల్దార్ మోసిన్ ముస్తాబా, ఎంపీడీవో శ్రీనివాస్, నాయకులు శ్రీను, భాస్కర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఎండీ గౌస్, ఐకేపీ సిబ్బంది సంపత్, భాగ్య, రేణవతి, తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని తీర్చిదిద్దే వృత్తి ఉపాధ్యాయ వృత్తి




**ప్రజాపక్షం/ నర్సంపేట :** సమాజాన్ని తీర్చిదిద్దే వృత్తే ఉపాధ్యాయ వృత్తి అని మాజీ కౌన్సిలర్ వేములసాంబయ్య గౌడ్ అన్నారు. గురువారం నర్సంపేట పట్టణం లోని జడ్‌పిఎస్‌ఎస్‌మోడల్ పాఠశాల ఉపాధ్యాయ మామిండ్ల మురళి పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి నర్సంపేట ఎంఈవో కొర్ర సారయ్య, మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ లు ముఖ్యఅతిధులుగా పాల్గొన్ని శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు శాంతకుమారి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు గుంటి రాంచందర్, ఈదునూరి రవీందర్ రెడ్డి, ఎస్. సర్దార్, నెల్లూట్ల భాస్కర్, రిటైడ్ ఎంఈవో గండి లింగయ్య, సోమేశ్వర్, కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు నందగోపాల్, శ్యామ ప్రసాద్, ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెల వాసుల ఇంటినెంబర్లు కేటాయించాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** గత నాలుగేళ్లుగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకోని జీవిస్తున్న కుటుంబాల ఇంటినెంబర్లు కేటాయించి వారి సమస్యలను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని దళిత రత్న, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి కళ్లెపల్లి ప్రణయ్‌దీప్ మాదిగ అన్నారు. నర్సంపేట పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వరంగల్ రోడ్డులోని అంబేద్కర్ నగర్ గుడిసెవాసులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 24వ రోజుకు చేరింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పట్టణంలోని వరంగల్ రోడ్డులో గుడిసెలు వేసుకోని అంబేద్కర్ కాలనీని ఏర్పాటుచేసుకున్నామని, ఈ కాలనీ వాసుల మౌళిక సమస్యలైన ఇళ్ల పట్టాలు అందించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఏప్రిల్ 21న ధర్మ యుద్ధ ప్రజాప్రదర్శన ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. చారి, లావణ్య, ఆరోగ్యం, సదన్న, రత్నం, సుధాకర్, భిక్షపతి, యాకుబ్‌చారీ, గుంపుల మాలతి, లత, ప్రమీల, లలిత, విజయ, భాగ్యమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో సర్వేపల్లి వర్ధంతి

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ భారత ప్రధమ పౌరుడు (రాష్ట్రపతిగా) పని చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతిని మండల ప్రజలు అన్ని రాజకీయపక్షాలు కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి, సిపిఐ, ఉపాధ్యాయులు వేరువేరుగా నిర్వహించారు. దేశానికి ఎనలేని సేవలు చేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన రాధాకృష్ణన్ అని మనకు విద్య బుద్ధులు నేర్పి మన జీవితాలను సరైన మార్గంలో నడిపించిన ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మహనీయుడని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చల్లా శ్రీపాల్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాల వారు సర్వేపల్లి రాధాకృష్ణన్ ను స్మరించుకున్నారు.

# విద్యార్థులు తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలి

వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య



**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కాకతీయ యూనివర్సిటీ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ... ఓరుగల్లు కు మణిహారంగా పేరుపొందిన కాకతీయ విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత పెంచాలే విద్యార్థులు చదువుల్లో రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను, ఉపాధ్యాయుల ఆంక్షాంక్షలను నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యానికి పెద్ద పీట వేస్తుందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తును చేరుకోవాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశించిన పే బ్యాక్ టు సొసైటీ ఆశయ సాధనలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు.యూనివర్సిటీ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సభాస్థలిని పరిశీలించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** వెంకటాపూర్ మండల కేంద్రంలో జరగబోయే భూభారతి చట్టం ప్రారంభ సభాస్థలి, వెహికిల్ పార్కింగ్ స్థలాన్ని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్త చైర్మన్ బానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, బిసి సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ,పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**ములుగు జిల్లాలోని నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావం, సిల్వర్ జూబ్లీ(రజతోత్సవ సభ) వేడుకలను ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించారు. ఈ భారీ బహిరంగ సభకు మండలంలో నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మల్లంపల్లి మండల సమన్వయకర్త పాలెపు శ్రీనివాస్, మల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, మాజీ ఎంపిటిసి మాచర్ల ప్రభాకర్, రేణిగుంట్ల సురేష్, దేవనగర్ గ్రామ నాయకులు, పోర్ల ఐలయ్య, రవీందర్, చోటు మహమ్మద్, జిల్లా యూత్ వింగ్ నాయకులుపాల్గొన్నారు.

## బడిబాట కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ కమలాపూర్:**కమలాపూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల కమలాపూర్ ఎస్‌సి కాలనీలో 2025–2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ముందస్తుగా నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను మండల అభివృద్ధి అధికారి గుండె బాబు, మండల విద్యాశాఖ అధికారి కె. శ్రీధర్ ఉదయం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిఎస్ఆర్ మల్లిక్ తో కలిసి ఆవిష్కరించారు. జడ్‌పిహెచ్‌ఎస్ బాయ్స్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శివ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు ఎం. సువర్ణ, అరుంధతి, ప్రభావతి, అతిక్ ఫాతిమా, పి. సంధ్య, సిఆర్‌పి ఏ. సుభాష్, అంగన్ వాడీ టీచర్ ఎం. పద్మ పాల్గొన్నారు.

## దాడి కేసులో పంజా రాజు రిమాండ్

**ప్రజాపక్షం/కమలాపూర్:**ఈనెల 2న మండలంలోని ఉప్పల్ గ్రామంలో రెండు వర్గాల మధ్య జరిగిన దాడి కేసులో నిందితుడైన పంజా దుర్గరాజు అలియాస్ రాజు ను రిమాండ్ కోసం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ హన్మకొండ ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందని కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు.

## ఏం వెలగబెట్టారని బిఆర్ఎస్ రజతోత్సవాలు జరుపుతున్నారు

కాంగ్రెస్ నాయకుడు ఎండి సద్దాంహుస్సేన్

**ప్రజాపక్షం / వేలేరు :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలోనే అనేక సంక్షేమపథకాలను అమలు చేయడమేకాకుండా ఎస్‌వర్గీకరణ,బిసిల రిజర్వేషన్లు, ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,గ్యాస్ సబ్సిడి,ఇందిరమ్మ ఇండ్లు,సన్నబియ్యం పంపిణీతోపాటు రైతు భరోస లాంటి పథకాలను అందిస్తుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని వేలేరు మండల కాంగ్రెస్ పార్టీనాయకుడు గ్రామమాజీఉపసర్పంచ్ ఎండి సద్దాంహుస్సేన్ అన్నారు.గురువారం వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు,బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు ధళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి గద్దెనెక్కిందుకా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలు జరుపుకుంటుందా,లేక ధళితులకు 3 ఎకరాల భూమి,డబుల్ బెడ్ ఇస్తానని మాయమాటలు చెప్పినందుకు రజతోత్సవాలు జరుపుకుంటుందా ప్రశ్నించారు, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వేలేరు మండల అభివృద్ధి కోసం ప్రశ్నిస్తే నాపై అక్రమకేసులు పెట్టి రౌడీషీటర్ తెరిపించిన పల్ల రాజేశ్వర్‌రెడ్డి తస్మాజాగ్రత్త ఇతరులను ప్రశ్నించేముందు నీవు చేసిన ఘనకార్యాలకు నేనేసాక్ష్యం కాదా అనిఅడుగుతున్నానని అన్నారు. కార్యక్రమంలో వేలేరు మండలయూత్ కాంగ్రెస్అధ్యక్షుడు గంగుల రణధీర్‌రెడ్డి,గ్రామశాఖఅధ్యక్షుడు కారం శ్రీనివాస్‌రెడ్డి, మంతపురి రాజు, దయ్యాల స్వాములు, జరుపుల రమేష్,కనుపర్తి సంపత్, జోడు ముంతల సంపత్, రాజమల్లయ్య, జల్తారు శ్రీనివాస్, మెరుగు సంజీవరెడ్డి,అక్కల ప్రశాంత్, రఫీ ,మనోజ్ ,ఎండి సలీమాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం తెగించిన కొట్లాడినోళ్లం:దాస్యం వినయ్ భాస్కర్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ కోసం తెగించిన కొట్లాడింది బీఆర్ఎస్ అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో 5వ డివిజన్ దాసరి వాడలో బుధవారం రాత్రి కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. మొదట దాస్యం వినయ్ భాస్కర్ పార్టీ జెండాను ఎగరవేశారు.అనంతరం డివిజన్ అధ్యక్షులు బొల్లిపెల్లి పున్నంచందర్ ఆధ్వర్యంలో మహాసభ గురించి ర్యాలీగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ, పోరాడిన వారు గులాబీ సైనికులని అన్నారు.తెలంగాణ కోసం పదవీ త్యాగాలు, కేసులు, పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నామని తెలిపారు. అనేక నిర్బంధాలను సైతం ఎదుర్కొన్నామని వివరించారు.ఈ నెల 27న ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ 25 పండుగ సందర్భంగా బహిరంగ సభను నిర్వహిస్తున్నందున ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు పండుగ సాగర్, నాయకులు రమేష్, రాజు, రమేష్ నాయక్, రాము, ప్రభాకర్, క్రిష్ణ, భార్గవ్, సమ్మయ్య, సోమేశ్వర్, అరవింద్, లత, రవళి, మౌనిక, శ్రీలత, రమ, సాయి, సతీష్ రెడ్డి, విశాల్, రవి, వికాస్, వినయ్, కిరణ్, ప్రణయ్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన్ని వైద్యశాఖ అధికారి తనిఖీ

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినా ములుగు జిల్లా వైద్యా శాఖ అధికారి ఈనెల 21 నుండి 28వ తేదీ వరకు జరగబోయే ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, మొదట ఉప కేంద్రాల వారిగా లెఫ్ట్ అవుట్, డ్రాప్_ అవుట్, టీకా ద్యూ ఉన్న పిల్లల జాబితాను తయారు చేసుకోని, తరువాత జాబితా ఆధారంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్నీ, నిర్వహించి అందరికీ టీకాలను వేయించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వలను, ఓపి రిజిస్టర్ను, వడదెబ్బ నివారణకు ఏర్పాటుచేసిన జింక్, ఓఆర్ఎస్ కార్నర్ను పరిశీలించినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవలకు వచ్చే రోగులకు జింక్, ఓ.ఆర్.ఎస్ వాడకంపై తెలియజేసి, వడదెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, గర్భిణీ స్త్రీల అంచనాల ప్రసూతి క్యాలెండర్ను పరిశీలించి, గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే, డెలివరీ అయ్యేటట్లు చూడాలని ముందస్తుగానే వారికి సాధారణ ప్రసూతి పట్ల లాభాలు సిజేరియన్ ఆపరేషన్ వల్ల కలిగే నష్టాలను తెలియజేయాలని, పుట్టిన పిల్లలకు తల్లిపాలు



పట్టించడం వల్ల కలిగే లాభాలను గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని వెంకటాపూర్ వైద్య సిబ్బందికి సూచించారు. తర్వాత సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జిల్లా మాత సంరక్షణ పోషణ అధికారి డాక్టర్ శ్రీకాంత్, జిల్లా శిశు ఆరోగ్యము వ్యాధి నిరోధక టీకాల నియంత్రణాధికారి డాక్టర్ రణధీర్, డాక్టర్ గౌతం, డెమో సంపత్ ,మిడ్లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ సంఘ మిత్ర, ఫార్మాసిస్ట్ రాజమణి, స్టాఫ్ నర్స్ మనెమ్మ, ఆయుష్ ఫార్మసిస్ట్ సంధ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిరెన్సీయల్స్‌గా మార్చాలి

డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ప్రభుత్వ పాఠశాలలు అన్నింటిని సెమీ రెసిడెన్సియల్స్‌గా మార్చాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి ఎ.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షులు డి.రవీందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను సెమీరెసిడెన్సీయల్స్‌గా అప్‌గ్రేడ్ చేసి విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం పుష్టికరమైన భోజనం, సాయంత్రం స్నాక్స్ పాలు అందించి పాఠశాలలోనే హోంవర్క్ చేయించి ఇంటికి పంపించాలన్నారు. ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డిఎలు వెంటనే విడుదల చేయాలని, జూలై 2023 నుంచి అమలైయ్యే విధంగా పిఆర్‌సిపై చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కరించి ఖాళీగా ఉన్న ఎంఇఒ, డైట్ లెక్చరర్స్ ప్రమోషన్లను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, జిల్లా కౌన్సిలర్లు డా.కిషన్, గొర్రె చిరంజీవి, కమిటీ సభ్యులు ప్రేమ్ కుమార్, జె.స్వప్న, రాజ్‌కుమార్, కిరణ్, కమలాకర్, లక్ష్మ న్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ అంబేద్కర్ కూడలి జంక్షన్ చేయాలి

కలెక్టర్‌కు ప్రజా సంఘాల నాయకుల వినతి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఎల్కతుర్తి మెదక్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేడ్కర్ విగ్రహం చుట్టు సుందరీకరణ చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. బుధవారం రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని అడుగుల దూరంలో ఉన్న బస్టాండ్ స్థలానికి మార్చాలని అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో నాయకులు గురువారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతి పత్రం అందజేసారు. రోడ్డు మధ్యలో ఉన్న అంబేద్కర్ విగ్రహం కదిలించకుండా జంక్షన్‌గా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేసారు. బస్టాండ్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం అదే స్థానంలో ఉంచాలని కోరారు. అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, కార్యదర్శి కండె సుధాకర్, అధికార ప్రతినిధి తూముల సదానందం, జెఎసి ఛైర్మన్ సారయ్య, నాయకులు లక్ష్మారెడ్డి, ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్ మాట్ల వెంకటస్వామి, మాజీ సర్పంచు రాంచంద్రం, నాయకులు మాడుగుల ఈశ్వరయ్య, వేముల జగదీష్ ఉన్నారు.

## సోనియా రాహుల్ గ్రాంధీలపై చార్జిషీట్ దాఖలు చేయడం సరికాదు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీలపై చార్జి షీటు ధాఖలు చేయడం సరికాదని దానిని తీవ్రంగా ఖండిస్తున్నానని కాంగ్రేస్‌పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు ఎండి నయూమొద్దీన్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు.రాజకీయ కక్ష సాధిపు చర్యల్లో భాగంగా బీజేపీ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని తెలిపారు.హెరాల్డ్ కేసులో రాహులసోనియా గాంధీలు తప్పకుండా నిరోదషులుగా బయటపడతారని ఆశాభావం వ్యక్తం చేసారు.

# రాహుల్ గాంధీది క్షమించే గుణం

**ప్రజాఫక్షం/సంగారెడ్డిప్రతినిధి:** రాహుల్ గాంధీ ది క్షమించే గుణమని. మోడీ ,అమీత్‌షా ది కుట్ర గుణమని, బీజేపిని అధికారంలోకి తెచ్చిన ఆద్వానీని ప్రదానమంత్రి ఎందుకు చేయలేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశ్నించారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో రాహుల్ గాంధీ పూర్వికులు ఏనలేని ఉద్యమాలు చేశారని ,ఇప్పటికి రాహుల్ గాంధీ అదే బాటలో నడుస్తూ క్షమించే గుణాన్ని అవర్చుకున్నారన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణలోని పాత పోస్ట్ ఆఫీస్ ఎదురుగా నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా ,రాహుల్ గాంధీ పేర్లను ఈడీ చార్జీ షీటులో చేర్చ డాన్న వ్యతిరేకిస్తూ ఆయన ధర్నా కార్యక్రమాన్నిచేపట్టారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీకి ఉన్న క్షమించే గుణం ఎవరికి లేదన్నారు. మోడీ అమిత్ షాలది కుట్ర గుణమని మండిపడ్డారు. ఒక వేళ పాము కాటు వేయడానికి వస్తే దాన్ని సముదాయించి అడవిలోకి వదిలే గుణం రాహుల గాంధీకి ఉన్నదని తెలిపారు. అదే మోడీ ,అమిత్‌షాలు అయితే పామును పట్టుకొని కొట్టి చంపుతారన్నారు. బీజేపిని అధికారంలోకి తెచ్చిన ఆద్వానీని ఎందుకు ప్రధాన మంత్రి చేయలేదని ఆర్‌ఎస్ఎస్ నాయకులను ఆయన ఈసందర్భంగా ప్రశ్నించారు. కానీ తమ నాయకులు సోనియాగాంధీ రాహుల్ గాంధీలు మన్మోహన్ సింగ్‌ను పది సంవత్సరాలు ప్రధాన మంత్రిని చేసిన ఘనత వారికి దక్కిందన్నారు. ఈ చర్యలతో బీజేపి నాయకుల వైఖరి చూస్తుంటే నక్కకి నాగలోకానికి ఉన్న తేడా తెలుస్తుందన్నారు. నెహ్రూ పుట్టిన పెరిగిన ఇళ్లను చూపిస్తూ జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. నేషనల్ హెరాల్డ్ విషయంలో బీజేపి నేతలు చేస్తున్న ఆరోపణలకు తాను ఒకటే సమాదానం చెబుతానాన్నని రాహుల్ గాంధీ ముతాత, మోతీ లాల్ నెహ్రూ ఇంటి దార్వాజాలు , కిటికీలు స్థంబాల విలువ చేయవు అన్నారు. మీరు చేసిన అవినీతి ఆరోపణలు అని అన్నారు. నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోడీ, అమిత్ షాలు అప్పటికి పుట్టలేదని స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపి నేతల పాత్ర ఏంటని ప్రశ్నించారు. స్వాతంత్ర సమరాన్ని ఉధృతం చేసేందుకు ప్రజలను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్ అని గుర్తు చేశారు. ఈ దర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులతో పాటు అనంతకిషన్, జార్జ్ జూల కంటి అంజనేయులు ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భారీగా రాళ్ల వర్షం..

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని పిల్లుట్ల, రత్నాపూర్, కొత్తపేట గ్రామాలలో ఉరుముల, మెరుపులతో భారీ రాళ్ల వర్షం పడింది. దీంతో వందల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని రైతులు పొలాలకు పరుగులు తీశారు. చేతికి వచ్చిన పంట నేలరాలి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కోసి అమ్ముకునే సమయంలో పంట నేలపాలు కావడంతో లబోదిబోమంటూ కంటతడితో ఆందోళనలకు గురవుతున్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## నిజాంపేట ఎస్ఐని సన్మానించిన గౌడ కులస్తులు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన బండి రాజేష్, ను నిజాంపేట మండల గౌడ కులస్తులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ కులస్తులు మాజీ ఎంపీటీసీ కిష్టా గౌడ్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, ఎల్లా గౌడ్, అంజా గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## నవీన్‌గుప్తా ఔదార్యం...

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం నవాబ్‌పేట గ్రామంలో దగ్గూరు సత్యనారాయణకు, రఘుజి ప్రశాంత్ కుటుంబానికి, మేకల పోచయ్య కుటుంబానికి, ఇమ్రాన్‌కు, నరాల సహదేవ్ కుటుంబానికి మొత్తం ఐదు కుటుంబాలకు రూ. 5వేల చొప్పున మొత్తం 30వేల సొంత నగదును శివ్వంపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్బర్, సురేందర్‌రెడ్డి, మహమ్మద్‌ఖాన్, వారాల గణేశ్, ఇసుగారి అరుణ్, షేక్ అలీ, కళ్యాణ్, జహంగిర్ ఉన్నారు.

## 19నుంచి ఆదివాసీ కాంగ్రెస్ గిరిజన శిక్షణా తరగతులు

**ప్రజాపక్షం/మహబూబాబాద్‌ప్రతినిథి:** ఈనెల 19,20,21 తేదీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజన శిక్షణా తరగతులు హనుమకొండ హరిత హోటల్‌లో జరుగుతున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ అధ్యక్షులు బోడ రవినాయక్ తెలిపారు. ఈ శిక్షణా తరగతులుకు ఏఐసిసి, పిసిసి నాయకులు, పార్టీ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, గిరిజన ఆదివాసి మేధావులు, నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని మండలాల గ్రామాల నుండి ఎంపిక చేసిన ఆదివాసి ప్రతినిధులకు ఫోన్ కాల్ ద్వారా ఆహ్వానించం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణకు ఎంపికైన వారు మూడు రోజులకు సరిపడా బట్టలు, తదిర వస్తువులు తీసుకుని రావాలని రవికుమార్ తెలిపారు.

## పెన్షన్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించు కోవాలి

**ప్రజాపక్షం/గజ్వేల్:** ఏకపక్షంగా తీసుకువస్తున్న కొత్త పెన్షన్ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జోన్ కన్వీనర్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన జూపల్లి రాంరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కేంద్రం పార్లమెంట్ సభ్యుల పారితోషికాలను ఎటువంటి చర్చలు జరపకుండా పెంచారని, 35 నుంచి 40 ఏళ్ల పాటు ప్రజలను అనేక సేవలందించిన పెన్షనర్లకు మాత్రం పెన్షన్ రివిజన్స్ ఎగనామం పెట్టడానికి బిల్లును ఆమోదించడం అన్యాయమని చెప్పారు. ఈ బిల్లును తక్షణమే ఉపసంహరించాలని, లేని పక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెన్షన్ పెంపుదల అనేది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్14 లోని ఆదేశాలని, వాటిని ఇప్పుడు ఉల్లంఘించడం ఎంతమాత్రం సరికాదని నిలదీశారు. కేంద్రం స్పందించి వెంటనే ఉపసంహరించుకోని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రం, రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, జిల్లా ఉపాధ్యక్షులు పాపిరెడ్డి, జిల్లా కార్యదర్శి మంజుల, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు, సుగుణాకర్, జోన్ పరిధిలోని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, విద్యాసాగర్, సత్తయ్య, పోచం, పర్వతం నర్సయ్య, రాములు, వెంకటయ్య, రాజ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.




## కళ్యాణానికి గోటి తలంబ్రాలు అందజేత

**ప్రజాపక్షం/గజ్వేల్:** భద్రాచల సీతారాముల కళ్యాణానికి 250 కిలోల గోటి తలంబ్రాలు అందించిన చరిత్ర గజ్వేల్ శ్రీరామకోటి భక్త సమాజం దక్కగా, ఈ నెల 22న జరిగే శ్రీ సీతారామ, ఉమామహేశ్వరుల కళ్యానానికి కూడా గోటి తలంబ్రాలు అందించాలని సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు శ్రీకారం అభినందనీయమని గజ్వేల్ కోర్టు జడ్జి ప్రియాంక పేర్కొన్నారు. గురువారం అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ప్రియాంక గోటి తలంబ్రాల కార్యక్రమంలో పాల్గొని రామనామ స్మరణ చేస్తూ వడ్లను ఓలిచి తలంబ్రాలుగా చేసి రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనడం అదృష్టమని, రామభక్తితో రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి మెచ్చుకోదగినది కాగా, ఇందులో భాగస్వాములను చేయడం ఎంతో తృప్తిని కలిగించిందని జడ్జి ప్రియాంక స్పష్టం చేశారు.



## ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట్ మండలం కె.వెంకట పూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అసైన్డ్ రాష్ట్ర భూ సమితి ప్రెసిడెంట్ బైండ్ల నందు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రాజిరెడ్డి మందుల పంపిణీ పంపిణీ చేయడం జరిగింది. వైద్య శిబిరానికి 200 పైగా ప్రజలకు ఉచిత టాబ్లెట్లు బిపి షుగర్ టెస్టులు అవసరమైన వారికి 60 మందికి పైగాచెవి ముక్కు గొంతు థైరాయిడ్ గర్భసంచి సంబంధిత శరీర సంబంధవ్యాధులకు ఉచితంగా ఆపరేషన్ చేయించడానికి 60 మందికి పైగా మల్లారెడ్డి హాస్పిటల్ కి రేఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రేమలత, మల్లారెడ్డి హాస్పిటల్ బృందం డాక్టర్ పుజీత, మనీష, దుర్గాపతి, తిహరి హోమ్ + స్టాఫ్ నర్స్ లు సోని, గ్రాయత్రి, ఫార్మా కరిష్మా మార్కెటింగ్ మేనేజర్ ఎండి మహమ్మద్ హరి కృష్ణ, గట్టు ప్రశాంత్, మజీ ఎంపిటిసి సిద్ధ రాములు, సొసైటీ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, సోమన్న, మహిపాల్, స్వామి, రాజేందర్, పార్షయ్య ఫీల్డ్ అసిస్టెంట్ కాసకైలాస్, నర్సింలు, పోశయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బేతాళ స్వామికి బోనాలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మెదక్ జిల్లా అల్లాదుర్గంలో గల రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచి బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు గురువారం బేతాళ స్వామి కి ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు బోనాలతో గ్రామ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో, డప్పు వాయిద్యాల నడుమ ఆటపాటలతో, బేతాళ స్వామి కి గోవిందా గోవిందా అని స్మరించుకుంటూ ఆలయం చుట్టు 5 ప్రదక్షిణలు చేసి స్వామివారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.

## నేడే చేవెళ్లలో భూభారతి అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం మండలం చేవెళ్ల గ్రామంలో ఈనెల 18న శుక్రవారం భూభారతి అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు అల్లాదుర్గం తహసిల్దార్ మల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అడిషనల్ కలెక్టర్, మెదక్ ఆర్డిఓ, రెవెన్యూ సిబ్బంది హాజరై భూ సమస్యలు తెలుసుకొని ఎలాంటి మార్పులు చేర్పులు చేయాలని అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు రైతులు హాజరై విజయవంతం చేయాలని తహసిల్దార్ మల్లయ్య తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన పొడాల మల్లేశం కుమారుడు పొడాల నవీన్ 19 సంవత్సరాలు బైక్ పై వెళ్తుండగా యాక్సిడెంట్ గురై హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. అనంతరం నిమ్స్ ఆస్పత్రికి తరలించి అక్కడ చికిత్స చేసిన తర్వాత బేగంపేటలోని రియాబినేషన్ లో ఖర్చు పెట్టలేని స్థితిలో ఉండి చల్మెడ గ్రామానికి ఇంటికి తీసుకువచ్చినారు. అనంతరం 15 రోజుల తర్వాత మరణించినాడు. ఈ విషయం తెలుసుకున్న కంటారెడ్డి తిరుపతిరెడ్డి మృతుని కుటుంబానికి రూ.10000/ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ నంద్యాల బాల్రెడ్డి, ఆకుల మహేష్, పార్టీ అధ్యక్షుడు రాగుల బాబు, మాజీ ఎంపిటిసి కిష్టాగౌడ్, భాజ సత్తయ్య, బాజ కృష్ణ, ఆకుల తిరుమలయ్య, ఆకుల భాస్కర్, సంగేపు స్వామి, బెస్త రమేష్, పొడాల నరేష్, కంపే పర్శయ్య, ఆకుల యాదగిరి, పొడాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకోని ఆత్మహత్య

**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలం లోని రామకృష్ణ పూర్ (వి) గ్రామానికి చెందిన పెండెం సదానందం (51) గురువారం ఉదయం తన ఇంటి వద్ద ఉన్న చేద బావి దూలానికి చీరతో ఉరి పెట్టుకొని బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలి పిన కథనం ప్రకారం పెండెం సదానందం గత కొన్ని రోజుల నుండి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని, రాత్రి అందరూ ఇంట్లో పడుకున్నారు. సదానందం బయట పడుకున్నా డని ఉదయం కనబడకపోవడంతో అతనిని కుటుంబ సభ్యులు వెతుకగ బావిలో ఉరివేసుకొని మృతి చెందాడని అనారోగ్య సమస్య లతో ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుడి భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/బెజ్జంకి:** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్,మండల అధికార ప్రతి నిధి జనగం శంకర్,మధుసూదన్ రెడ్డి,నాయకులు పోతిరెడ్డి మధు సూదన్ రెడ్డి,శానగొండ శరత్,రాజు మహేందర్,బెజ్జంకి పవన్ కుమార్,శీలం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ఈ నెల 27న హన్మకొండలో నిర్వ హించే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని ఎంఎల్‌సి యాదవరెడ్డి, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జగదేవ్‌పూర్‌లో ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగిం చారు. గతంలో తమ పార్టీ చేసిన కొన్ని తప్పిదాల వల్లనే తాము అధికారం కోల్పోయ్యామని అలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయాలని కోరారు. గ్రూపు తగాదాలతో పార్టీ అధికారం కోల్పోయిందని అలాంటి తప్పిదాలను మళ్లీ చేస్తే బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు దూరం కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యాద వరెడ్డి, నరేష్, చంద్రశేఖర్, ఉపేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, యాదగిరి, కిరణ్,బాల్‌కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో మౌలిక సదుపాయాలు

**ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్నా కూలీలకు పని ప్రదే శంలో మౌలిక సదుపాయాలు త్రాగునీరు, ఫస్ట్‌ఎయిడ్ మెడికల్ కిట్లులతో పాటుగా టెంట్లులాంటి వసతుల ఏర్పాటు చేసుకోవడా నికి పరికరాలను ధూళిమిట్ట మండల కేంద్రంలోని గ్రామ పంచా యితీ ఆవరణలో జిపి కార్యదర్శి సిద్దేశ్వర్ వెంకటమ్మ, ఫీల్డ్ అసి స్టెంట్ గుంటిపల్లి బాలకిషన్‌లు ఉపాధిహామీ కూలీలు మెట్లకు అందజేశారు. పని ప్రదేశంలో మెట్లు జాగ్రత్తలు తీసుకుంటూ పని చేయాలని అన్నారు. ఎండదెబ్బ తలగకుండా జాగ్రత్తలు వహించా లని, అందుకోసమే మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గుంటిపల్లి బాలకి షన్ ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

## వేణుగోపాల్ స్వామి బ్రహోత్సవాలు

**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర సహిత వేణుగోపాల స్వామి దేవాలయంలో ఈ నెల తేది 18 నుంచి 20వ తేది వరకు 38వ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ ఉత్సవ కమిటీ పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశ ప్రతిష్ట, ధ్వజా రోహణము, స్థాపిత దేవత మూలమంత్ర భావనము. శనివారం ఉదయం స్థాపిత దేవత మూలమంత్ర హవనం, సామూహిక అష్టో త్తర శత కుంకుమార్చనలు, తీర్థ ప్రసాద వినియోగం, ఆదివారం ఉదయం శ్రీ అలివేలుమంగా పద్మావతి, వేంకటేశ్వర స్వామి కళ్యా ణోత్సవము, మధ్యాహ్నం పూర్ణాహుతి జరుగునని పేర్కొ న్నారు.అనంతరం తీర్థ ప్రసాద అన్నదాన వితరణ కార్యక్రమం జరుగునని తెలిపారు.వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వంపై భగ్గుమన్న మానుకోట అర్బన్ కాంగ్రెస్

**ప్రజాపక్షం/మహబూబాబాద్/ప్రతినిధి:** కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఈడి కేసు నిరసిస్తూ మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో జిల్లా కేంద్రంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రపటాలను పట్టుకుని వారికి మద్దతుగా ఈడి నోటీసులను ఖండిస్తూ పెద్ద ఎత్తున ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం అదాని, అంబానీ చెప్పినట్లు చేస్తూ, భావిభారత ప్రధాన మంత్రి అయిన రాహుల్ గాంధీపై కక్షపూర్వకంగా కేసులు పెట్టి నానా ఇబ్బం దులు పెడుతోందని విమర్శించారు. ఈ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న స్పందన చూసి ఓర్వ లేక అటువంటి కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నార న్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని కులాలను, అన్ని మతా లను ప్రేమిస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాన చేసిం దని, బిజెపి ప్రభుత్వం మాత్రం ఒక మతాన్నే ప్రోత్స హించుకుంటూ నేడు పాలిస్తోందని ఆయన విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయ కులు ఎండి హరుణ్, టిపిసిసి ఓబిసి సెల్ స్టేట్ కోఆర్డినే టర్ పింగ్రాల రాందాసు, జిల్లా కాంగ్రెస్‌నాయకులు ప్రసాద్‌నాయక్, ఐఎన్‌టియుసి టౌన్ అధ్యక్షులు



మందాటి శ్రీనివాస్, టౌన్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బండారు చిరంజీవి, నాయకులు సప్పిడి రంజిత్, టౌన్ మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ అనంతుల రాజమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సరస్వతి, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి, భీమా, భాస్కర్, ఇరుగు వీరన్న, రాంజీనాయక్, బోడ రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** హైదరాబా ద్‌లో ఈ నెల 21న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురు వారం పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు తాళ్ల మల్లయ్య అధ్యక్షతన వాల్ పోస్టర్‌ను



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల హామీలైన 250గ జాల ఇంటి స్థలం, రూ.25వేల పెన్షన్‌ను అమలు చేయాలని, కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21న జరిగే ఉద్యమకారుల ప్లీనరీకి జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి నర్సింహారెడ్డి, బౌరి శెట్టి అల్లాబాబు, జిల్లా కోఆర్డినేటర్ కొండ వెంకన్న, డివి జన్ అధ్యక్షుడు అనపురం వెంకన్న, మండల కార్యదర్శి వేర్పుల వెంకన్న, నాయకులు కొదునూరి సదాకర్, విద్యాసాగర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి ఆత్మీయ వీడ్కోలు

**ప్రజాపక్షం/కొహెడ:** కొహెడ మండలం శనిగరం ఉన్నత పాఠశాలలో బాల్‌రెడ్డి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతి థిగా హాజరైన జిల్లా సెక్టోరియల్ అధికారి శ్రీ రంగనాథ్ మాట్లాడుతూ ఫిజికల్ సైన్స్ టీచర్ బాల్‌రెడ్డి సేవలు మరువలేనివని, ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది తప్పనిసరి అని ఉద్యోగి భౌతికంగా పాఠశాలకు దూరమైనప్పటికి తన జ్ఞాపకాలు ఎప్పటికీ విద్యార్థుల, తనతో కలిసి పని చేసిన ఉపాధ్యాయుల మనసులలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు.తన శిష్యులు ఎంతో మంది తన సూచనలు, సలహాలు పాటించి చక్కగా చదివి, మంచి ఉద్యోగాలలో వివిధ రంగాలలో ఉన్నత స్థానాలలో స్థిరపడి ఉన్నారన్నారు.బాల్ రెడ్డి మాట్లాడుతూ తన 29 సంవత్సరాల ఉద్యోగ జీవితము తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని, విద్యార్థులు తోటి ఉపాధ్యాయులు అందరూ తనకు సహకరించారని, తన తల్లిదండ్రులకు, ఉద్యోగ జీవితంలో సహాయ సహకా రాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలి పారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ స్తులు బాల్‌రెడ్డి దంపతులకు ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం సరళ, సెక్టోరియల్ అధికారి బేతి భాస్కర్, మండల విద్యాధికారి రాళ్ల బండి పద్మయ్య, ప్రధానోపాధ్యా యులు ఎండి మహమూద్, ఎస్ పద్మ, ఏపీసీ చైర్మన్ సిరికొండ శ్యామల, ఉపాధ్యాయులు వేణుగోపాల్, జగ దీశ్వర్, లక్ష్మీ, కన్యాకుమారి, సిఆర్పిలు, ఎమ్మార్సీ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఆదివాసీ జీవోలను చట్టం చేయండి

**ప్రజాపక్షం/గూడూరు:**ఆదివాసీల జీవోలను చట్టం చేయాలని ఆదివాసి సంఓఎమ పరిషత్ జాతీయ అధ్య క్షుడు దాట్ల నాగేశ్వరరావు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధా కర్ డిమాండ్ చేశారు.గురువారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల అత్యవసర సమావేశం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅ



తిథులుగా ఆదివాసి పరిషత్ జాతీయ అధ్యక్షుడు దాట్ల నాగేశ్వరరావు సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భారత రాజ్యాంగంలోని 5 వ షెడ్యూల్ ఉన్నటువంటి విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలోని 29 ప్రభుత్వ శాఖలలో ప్రత్యేకమైనటువంటి స్థానికత నియామకాలు తో ఉద్యోగ నియామకాలు చేపట్టేది గత ఐదు సంవత్సరాల నుండి ఈ నియామకాలు గిరిజనే తర్ల ఆటంకం కలిగిస్తూ కోర్టుల్లో కేసులు వేస్తూ ఆది వాసీ నిరుద్యోగ యువత తీరని అన్యాయం చేస్తున్నారు. తద్వారా ఆదివాసి యువత పక్కదారి పడుతూ చెడు వ్యసనాలకు బానిస అవుతుంది జీవన భృతి లేక కటిక దరిద్ర జీవితాన్ని అనుభవిస్తూ అనేక ఇబ్బందులు పదు తూన్నారు ఆదివాసీలకు చెందవలసిన ప్రభుత్వ జీవో లను చట్టం చేయాలని గత ఐదు సంవత్సరముల నుండి ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. నాటి ప్రభు త్వలు వీటిని పట్టించుకోకపోగా నేడు ప్రత్యేక తెలం గాణ రాష్ట్రంలో ఎలక్షన ముందు జీవోలను చట్టం చేస్తా మని జీవో నెంబర్ 3తో పాటు 29 ప్రభుత్వశాఖలోని జీవోలను రక్షణ కల్పిస్తామని హామి ఇచ్చిన అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ప్రభుత్వాన్ని కొనసాగిస్తు న్నారు. ఈకిర్యక్రమంలో సంక్షేమ పరిషత్ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఆగబెయిన చంద్రయ్య దోర తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు బోల్లి సారయ్య తది తరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వేత్త వంగపల్లి అంజయ్య

**ప్రజాపక్షం/కొండపాక:** సిద్దిపేట జిల్లా కుకు నూరుపల్లి మండల కేంద్రంలో గురువారం సిద్ది పేట జిల్లా ఆర్యవైశ్య మహా సభ మాజీ అధ్య క్షులు కాసం నవీన్, ఆధ్వర్యంలో కుకునూరు పల్లి రామాలయ భక్తి బృందం తరపున యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవ ర్గంలోని కాచారం కైలాసపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ అర్చకులు రేణుకాంబ ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామిని సన్మానిం చారు.ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లా డుతూ కాచారం అంజయ్య స్వామి నిరంతరం దైవ సేవలో నిమగ్నమై అమ్మవారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పూజలు చేస్తూ అందరికి మంచి జరగాలని దృఢ సంకల్పంతో అమ్మవారి సేవలో నిమగ్నమై ఉంటూ ప్రజలలో మమేకమై ఎన్నో సేవా కార్య క్రమాలు నిర్వహిస్తూ ప్రతి మంగళవారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వద్ద భక్తులకు మహా అన్న ప్రసాదం అందజేస్తూ, ప్రజలను భక్తి మార్గం వైపు వెళ్లే విధంగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఉప్పల రాజు, కొమురవెల్లి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం వారోత్సవాలు



**ప్రజాపక్షం/కొహెడ:** కొహెడ మండలం నాగస ముద్రాల గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషణ పక్షం వారోత్సవాలు నిర్వహించారు.పౌష్టికాహారానికి సంబంధించిన స్టాళ్ళను ఐసిడిఎస్, సిడిపివో జయమ్మ, సూపర్ వైజర్ కవిత, కార్యదర్శి శ్రీకాంత్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసు కోవాలని, అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠ మని, ఆరు నెలలలోపు పిల్లలకు నీరు తాగించ రాదన్నారు.ఆకుకూరలు, కూరగాయాలు, పండ్లు, చిరుధాన్యాలు గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శారద, వి.శారద హెల్త్ డిపార్టుమెంట్ రమ ఏఎన్ఎమ్ పావని, చంద్రశేఖర్, సునిత, రజిని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తదితరులు పాల్గొ న్నారు.

## సంక్షేమ ఫలాల అమలు... కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట** : నిజాయితి గల రాజకీయాలతో అభివృదే ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వచ్ఛత పాలన కొనసాగుతుందని, ఇది రాష్టానికే కాదు దేశానికి ఆదర్శమని ఆ పార్టీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మద్దూరు మండల మాజీ జెడ్పీటీసి గిరి కొండల్‌రెడ్డి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్‌లు అన్నారు. సిద్దిపేట జిల్లా ధూల్మిట్ట మండలంలో జాలపల్లి గ్రామంలో 25లక్షల రూపాయలతో సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తరువాత ఈ సంవత్సర కాలంలో సమారు 49 లక్షల రూపాయలతో అమ్మా ఆదర్శ కమీటీ ద్వార ప్రభుత్వ పాఠశాల ప్రహారీ గోడ, 25లక్షల ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో కలపి 74 లక్షల రూపాయలతో పనులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామాలలో సంక్షేమ పలాల అమలు కాంగ్రేస్‌తోనే సాధ్యం అని గిరి కొండల్‌రెడ్డి చెట్కూరి కమలాకర్ యాదవ్‌లు అన్నారు. అభివృద్ధిలో సహకరిస్తున్న జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గం ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి, ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డికి జాలపల్లి గ్రామం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. సీసీరోడ్డు నిర్మాణపనులు నాన్యతతో జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాంరెడ్డి, కరుణ తిరుపతి యాదవ్, బూర గంగాధర్, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గోంన్నారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల నివేదిక అందజేయాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** అకాల వర్షాలకు దెబ్బ తిన్న వ్యవసాయ, వాణిజ్య పంటల నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బ తిన్న పంటల నివేదిక రూపకల్పనపై వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంట నష్టం అంచనాలు ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం అందచేయుటకు ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## ఆర్టికల్చర్ అధికారిగా సునీల్ కుమార్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లా ఉద్యాన వన శాఖాధి కారిగా పూర్తి అదనపు బాధ్యత అప్పగిస్తూ సంచాలకులు యాస్మిన్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు భాద్యతతో విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు 317 ఉత్తర్వులు మేరకు నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. వెంకటేశ్వర్లు బదిలీతో జిల్లా ఉద్యాన శాఖ అధికారి పోస్టు ఖాళీ అయిన సందర్భంగా హార్టీ కల్చర్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎ.సునీల్ కుమార్ కు జిల్లా ఉద్యాన వన శాఖాధి అధికారి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ సంచాలకుల ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఉద్యాన వన శాఖాధికారిగా నియమించబడిన సునీల్ కుమార్ గురువారం పదవి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తన నియామకపు ఉత్తర్వులు ప్రతిని అందచేశారు.

## మృతికి కారణమైన వైద్యులను సస్పెండ్ చేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రభుత్వ ఆసుపత్రిలో మృతిచెందిన బాలుని మృతికి కారణమైన వైద్యులను సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చనిపోయిన బాలుని కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అర్చనను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని లక్ష్మి నారాయణపురం గ్రామానికి చెందిన గర్భిణీ అర్చన పురిటి నొప్పులతో బాధపడుతూ గత మూడు రోజుల క్రితం ఆసుపత్రిలో చేరగా, వైద్యుల నిర్లక్ష్యంతో కడుపులోనే బాలుడు మృతిచెందారని విషయం చాలా బాధాకరమన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, మదార్, సంపత్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లారీ అసోసియేషన్ అభివృద్ధికి సహకరిస్తా

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** లారీ అసోసియేషన్ అభివృద్ధికి నా వంతు సహకరిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి లో కాకతీయ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన భవనానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ, లారీ ఓనర్ల హక్కులను కాపాడుతూ, వారి సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ఈ కార్యాలయం లారీ ఓనర్లకు కేంద్ర బిందువుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, చెరుకుతోట శ్రీరాములు, మేకల చంద్రయ్య, గండి చిరంజీవి, నర్సిహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కమిటీని గురువారం మండలకేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా కన్నెబోయిన ఐలయ్య యాదవ్,ఉపాధ్యక్షులుగా తైనేని రమేష్,అనీల్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా నాగుల సాయి కుమార్,కోశాధికారిగా గడ్డం వెకటేశ్వర స్వామి,సహాయ కార్యదర్శులుగా విజయగిరి దేవేందర్,నస్పూరి సాయికృష్ణ,సోషల్ మీడియా ఇంచార్జిగా ఆన్కారి అనీల్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా కొరిషెట్టి పవన్,దాగం గణేష్,మాడెం రాము,చీలం అనీల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగ అధ్యక్షుడు ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన బాద్యతలను కమిటీ సభ్యులతో కలిసి వారి సలహాలు సూచనల మేరకు సక్రమంగా నెరవేర్చడానికి కృషి చేస్తానని అన్నారు.విగ్రహ ఏర్పాటుకు అందరూ సహాకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజేపీ మండల అధ్యక్షుడు మనోజ్, కోల అశోక్,వెకటయ్య,గడ్డం శ్రీనివాస్,ఆన్కారి రాజెందర్,తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక తవ్వకాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై చర్యలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో కొనసాగుతున్న పుష్కర అభివృద్ధి పనుల కోసం గోదావరి విఐపి ఘాట్ ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఇసుక తవ్వకాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా మైనింగ్ ఏడికి గురువారం ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. క్షేత్రంలో జరిగే సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులను టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు నిర్మాణం పనుల కోసం విఐపి ఘాట్ గోదావరి తీర ప్రాంతంలో భారీ ఎత్తున ఇసుక తవ్వకాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లు మైనింగ్ శాఖలో అనుమతులేమైనా తీసుకున్నారా..? ఒకవేళ అనుమతులు తీసుకోనట్లయితే ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి కాంట్రాక్టర్లు నిర్మాణం పనుల కోసం భారీ ఎత్తున డంపింగ్ చేసిన ఇసుక నిల్వలను తక్షణమే స్వాధీనం చేసుకొని సదరు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సురేష్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**ప్రజాపక్షం/బెజ్జంకి:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌళిక సదుపాయాలను కల్పించాలని సిద్దిపేట డిఆర్డీవో జయదేవ్ ఆర్య అన్నారు.గురువారం మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని తక్షనమే సంబంధిత మిల్లులకు పంపించి రైతులకు తమ ఖాతాలో సకాలంలో డబ్బులు అందేవిధంగా చూడాలని సిబ్బందికి సూచించారు.అనంతరం గాగిళ్ళాపూర్,గుగ్గిళ్ల గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులనను పరిశీలించారు.వీరి వెంట ఎంపిడివో ప్రవీణ్,ఏపిఎం నర్సయ్య,సీసీ సారయ్య,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని లక్ష్మి నారాయణపురం గ్రామానికి చెందిన యాట అర్చన తన మొదటి కాన్పు కోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన ఆమెకు పుట్టిన పసికందు మృతిచెందిన ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి బాధిత కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరామర్శించి ఆ కుటుంబానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, దేవస్థానం మాజీ చైర్మన్ గంటా రాంనారాయణ గౌడ్ (65) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఆయన మృతి పట్ల స్థానికులు, పలువురు నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలంలో గత మూడు రోజులుగా అకాల వర్షం వడగళ్ల వానలకు కోతకు వచ్చిన వరి పంట, మొక్కజొన్న, మిర్చి పంటలకు తీవ్ర నష్టం జరిగిందని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని భూపాలపల్లి బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వడగాళ్ల వానకు నేలకొరిగిన పంటలను రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి, భూపాలపల్లి జిల్లా బిఎస్పి అధ్యక్షుడు పొన్నం బిక్షపతి పరిశీలించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను కష్ట కాలంలో ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది అని అన్నారు. రెక్కల కష్టం చేసి పంట పండించి మార్కెట్ వెళ్లే సమయంలో వడగళ్ల వాన వచ్చి రైతులను తీవ్ర నష్టం చేసిందని వారు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వ్యవసాయ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యటించి అకాల వర్షం వడగళ్ల వానకు నష్టపోయిన రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంగీ రవి వర్మ, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీకి స్వల్ప ప్రమాదం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గురువారం ఉపాధి పనులకు వెళ్లిన లేతకారి జక్కమ్మ అనే మహిళ ఉపాధి హామీ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో ఆమె కుడిచేయి మణికట్టు వద్ద విరిగింది. వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించారు.

## సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని దేవస్థానం ఈఓ కార్యాలయంలో గురువారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆధ్వర్యంలో అధికారులతో కలిసి సరస్వతి పుష్కరాల పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, కాళేశ్వరం క్షేత్రంలో వచ్చే నెల మే 15 నుండి 26 వరకు జరిగే సరస్వతి పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని,సరస్వతి పుష్కరాలు సమీపిస్తుండటంతో పుష్కర అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సరస్వతి, ప్రధాన పుష్కర ఘాట్ వద్ద పనుల పురోగతిపై సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, వైద్య, ఇరిగేషన్, విద్యుత్, సింగరేణి, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ వాల్.. పెయింటింగ్ వేసిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: ఛలో వరంగల్ ప్రచారంలో భాగంగా సంగారెడ్డి పట్టణంలో జై కేసీఆర్ ,ఛలో వరంగల్ అనే వాల్ పెయింటింగ్‌ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వేసారు. చలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. గ్రామ ,మండల స్థాయిలోబిఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లు అంటించాలని కోరారు. స్వచ్ఛందంగా కేసీఆర్ బహిరంగ సభకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చి రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, నరహరి రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన రెడ్డి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పంటకు రూ.500 బోనస్ ఇవ్వాలి

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది, ఇంద్రకరణ్ ,నాగపూర్ గ్రామాల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి (రబి) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా దళారులకు ఎక్కడ తావు లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వరి దాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు అదనంగా రూ. 500లు రూపాయలు ఇస్తామని ప్రకటించింది. ప్రకటించిన విధంగానే దొడ్డు రకం ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే కౌలు రైతులకు సైతం రైతు భరోసా పథకాన్ని వర్తింప చేసి ఎకరానికి రూ.7500లు చొప్పున ఏడాదికి రూ. 15 వేలుఅందజేస్తామని ప్రకటించిందని ప్రకటించిన విధంగానే వెంటనే కౌలు రైతులకు భరోసా అందించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికి ఋణమాఫి చేస్తామని ఊరించి ఉసూరుమనిపించిందన్నారు. ఆంక్షలు లేకుండా పూర్తి స్థాయిలో రైతు ఋణమాఫి చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు ప్రభాకర్ రెడ్డి, గోపాల్ ,మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి ,ప్రభాకర్, అధికారులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట: తెలంగాణ రైతులకు పండుగ తీసుకొచ్చిన నాయకుడు కెసిఆర్ అని, కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వకుండ, వారికి కావల్సిన 24 గంటల విద్యుత్, పెట్టుబడి సాయం, సమయానికి కావల్సిన విత్తనాలు, ఎరువులు వీటితో పాటుగా సాగునీరును అందించడంతో పంటలు పుష్కలంగా పండించగలిగారని జాలపల్లి తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ పేర్కొన్నారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో బిఆర్ఎస పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్టీ రజితోత్సవ బారీ బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను గురువారం ధూల్మిట్ట మండలాలోని జాలపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ... ఏప్రిల్ 27 వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో పాటుగా కార్యకర్తలను కోరారు. బిఆర్ఎస్ హయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వలేదని, రైతులకు 24గంటల కరెంటు, పెట్టుబడి సాయం అందించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగులపల్లి కుమార్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ రాగుల సంపత్, ముఖ్య నాయకులు, పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తాం

ప్రజాపక్షం/ తొర్రూరు : తొర్రూరు ప్రజా సమస్యలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్ అన్నారు. డివిజన్ కేంద్రం లోని పలు సమస్యల పరిష్కారం కోసం తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పరిష్కార పోరాట వేదిక ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షలను విరమింపజేసేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీ నాయకులు నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షలో కూర్చున్న నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోశ్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్‌తో కలిసి హామ్యా నాయక్ మాట్లాడుతూ పాలకుర్తి



ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తొర్రూరులో ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం రూ.5కోట్లు మంజూరు చేయించిందని, పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మాణం చేస్తుందని, ఏటీఓ కార్యాలయాన్ని తొర్రూరులో ఏర్పాటు చేస్తుందని, జిల్లాకు మంజూరైన సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సీఎం సహకారంతో తొర్రూరు డివిజన్ కేంద్రంలోనే ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మంగళపల్లి రాంచంద్రయ్య, సురేందర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, చెవిటి సదాకర్, వెంకన్న యాదవ్, శ్రీనివాస్, చిదిరాల రవి, మహేశ్‌యాదవ్, గిరిధర్, పరశురాములు, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/టేకుమట్ల: బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహాసభను విజయవంతం చేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి ఆధ్వర్యంలో మండల కేంద్రం నుంచి వెంకట్రావుపల్లి (బి) వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని వెంకట్ రావుపల్లి (బి), బోర్నపల్లి, ద్వారక పేట, రామకృష్ణాపూర్ (వి), వెలిశాల, గరిమిళ్ళపల్లి, రాఘవపూర్ గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ గత 25 ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆశయాలకు అంకితమై పనిచేస్తుందని అన్నారు. కెసిఆర్ చేసిన పనులే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలు కైవసం చేసుకుంటుందని ఆయన అన్నారు. ఇసుక ట్రాక్టర్ల ర్యాలీ నడుస్తున్న అధికారులు మౌనంగా ఉండడం విడ్డూరంగా ఉందన్నారు. మండలంలో ఇసుక దందా



నడుస్తున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక పేరు చెప్పి పట్టణాలకు తరలిస్తూ దందా నడిపిస్తున్న వారిని పట్టుకుని శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. రైతుల పంట పొలాలు ఎండిపోతున్న పట్టించుకోని ఎమ్మెల్యే రైతుల కోసం నిర్మించిన చెక్ డ్యామ్ కు బాంబులు పెట్టి పేల్చిన వాళ్లను శిక్షించాలని కోరితే పట్టించుకోకుండా తన అసమర్థను వ్యక్తం చేయడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి స్థాయి నుండి గ్రామ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలకు ఒక హెచ్చరిక కావాలి అంటే ఏప్రిల్ 27న జరిగే టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య,కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ, మండల నాయకులు ఆది రఘు, బందెల నరేష్, ఊద్దమరి మహేష్, నేరెళ్ల శ్రీనివాస్, నల్లబెల్లి రవి, అప్జల్, గువ్వాడి లక్ష్మణ్, దొడ్డ కోటి, మారం లింగారెడ్డి, అచే కుమార్ స్వామి, గిరవేణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో అన్ని భూ సమస్యలకు పరిష్కారం

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం లభిస్తుందని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలంలో బాలజీ ఫంక్షన్ హాల్‌లో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఆర్ఓఆర్ తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, సాధాబైనామల క్రమబద్ధీకరణపై రైతులకు అవగాహన కల్పించారు. భూ సమస్యలపై అప్పీలు వ్యవస్థ, భూదార్ కార్డులు, ఈ చట్టం ఏ భూములకు వర్తిస్తుందని, ఇంటి స్థలాల హక్కుల రికార్డు వంటి అంశాలపై రైతులు, ప్రజాప్రతినిధులకు విస్తృతంగా తెలిపారు. సదస్సులో భాగంగా రైతులు, ప్రజాప్రతినిధులు లేవనెత్తిన పలు సందేహాలు, సలహాలను విన్నవించగా, అధికారులు ఓపికతో సందేహాలను నివృత్తి చేస్తూ సలహాలను స్వీకరించారు. భూ భారతి చట్టం రైతులకు సమగ్ర అవ



గాహన కల్పించటంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అంతకు ముందు భూభారతి చట్టంపై అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, డిపిఓ దేవకిదేవి, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు , వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## శ్రీవాణి స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట పట్టణ పరిధిలోని భారతీనగర్‌లోని శ్రీవాణి స్కూల్లో యుకెజి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ డేలో పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్ సత్యం మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో మొదటి మెట్టు విజయవంతంగా పూర్తి చేసుకున్నారని,వారి భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని కోరుకొంటున్నానని అన్నారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యేయేషన్ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృపాకర్,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చదువే ముఖ్యం చదువుకుంటేనే భవిష్యత్తు




ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: విద్యార్థులు చదువుకొనే సమయంలో చెడు అలవాట్లకు బానిస కాకుండా, ప్రతి ఒక్కరు చదువుపై దృష్టి పెట్టి బాగా చదువుకుంటేనే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని సిద్దిపేట త్రీటౌన్ ఎస్ఐ తిరుపతి అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లిలోని కెజిబివి విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన చట్టాలు,షీటీం నిర్వహిస్తున్న విధులు, షీటీమ్‌తో రక్షణ ఎలా పొందవచ్చు, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నేతన చట్టాల గురించి త్రీటౌన్ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, డ్రగ్స్, మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ పెట్టి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆశియా, ఎఎస్ఐ కిషన్, కానిస్టేబుల్లు మమత, ప్రవీణ్, లక్ష్మి నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో శిశువులకు అన్నప్రాసన



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట అర్బన్ మండలంలోని బక్రిచెప్యాల,ఎన్సాన్‌పల్లి,నాంచారుపల్లి గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలలో శిశువులకు గురువారం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ శారద మాట్లాడుతూ మహిళలు,గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలని,ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత,అంగన్‌వాడీ టీచర్స్ పద్మ,నాగరాణి,ఎఎన్ఎం,ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.